


# జీఎంఆర్ వరలక్ష్మి పౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**తూప్రాన్:** పురపాలిక పరిధిలోగల 8వ వార్డు గీతా రెడ్డి కాలనీలో జీఎంఆర్ వరలక్ష్మి పౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో గల మహిళలకు ఆట పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ వరలక్ష్మి పౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, వాలంటర్ పోచలు మరియు మహిళలు పాల్గొన్నారు.